## ప్రధాని సభకు వెళ్ళుటకు ఏర్పాట్లు జాగ్రత్తగా చేపట్టండి : కలెక్టర్ డా. వెంకటేశ్వర్



**తిరుపతి/పెన్ పవర్/మే 1 :** ఈ నెల మే 2న భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర రాజధాని పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టుటకు విజయవాడ సభలో పాల్గొనుటకు విచ్చేయుచున్నారని, జిల్లా నుండి ప్రజలు సభకు వెళ్ళుటకు ఏర్పాట్లు జాగ్రత్తగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ బుధ, గురువారాల్లో అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమరావతి పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడానికి గౌరవ ప్రధానమంత్రి రానున్న నేపథ్యంలో, రాష్ట్ర రాజధాని నిర్మాణంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రజల భాగస్వామ్యం ఉండాలనే సత్సంకల్పంతో జిల్లాలోని ప్రతి నియోజకవర్గం నుండి పది బస్సులకు తగ్గకుండా ప్రజలను స్థానిక ప్రజా ప్రతినిధుల సమన్వయంతో అమరావతిలో జరిగే సదరు సభకు జాగ్రత్తగా జిల్లా నుండి తీసుకెళ్లి తిరిగి వారిని సురక్షితంగా తీసుకురావాల్సి ఉంటుందని అందుకు సంబంధించి మొత్తం ఏర్పాట్ల సమన్వయం జెసి శుభం బన్సల్ చూడాలని సూచించారు. అలాగే జిల్లాలోని ఏడు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు వారి వారి నియోజకవర్గం నుండి ప్రజలను సదరు సభకు పూర్తి సౌకర్యాలతో తరలించే బాధ్యత చూసుకోవాలని, ప్రతి వాహనానికి ఒక పాయింట్ పర్సన్, అలాగే ప్రతి వాహనానికి ఇద్దరు డ్రైవర్లు ఉండేలా చూడాలని అన్నారు. బస్సులు ఏర్పాటు రీజనల్ మేనేజర్ ప్రజా రవాణా శాఖ, జిల్లా రవాణా శాఖ అధికారి సమన్వయంతో పని చేయాలని సూచించారు.

# పెన్ పవర్

## వై.ఎస్.ఆర్. కడప
## అన్నమయ్య జిల్లా

## జాబ్ కార్డులున్న ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులు

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురం, పెన్ పవర్ మే 01 :** జిల్లాలో గ్రామాలను స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పేర్కొన్నారు. గురువారం రాప్తాడు మండలం ఎం.బండమీదపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ముందుగా ఎం.బండమీదపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. లబ్ధిదారుల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏవైనా ఉంటే తెలపాలని, ప్రభుత్వం నుంచి ఏదైనా సహాయం అవసరమైతే చేస్తామని లబ్ధిదారులకు తెలిపారు. అనంతరం గ్రామ పరిధిలోని లాలాసాహెబ్ పల్లి వద్దనున్న చెరువులో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పూడికతీత పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. స్వయంగా గడ్డపార చేతబట్టి జిల్లా కలెక్టర్ ఉపాధి పనులు చేశారు. రోజుకు ఎన్ని క్యూబిక్ మీటర్ల పనులు చేయగలుగుతున్నారు, మంచినీరు ఇస్తున్నారా, నీడ ఏర్పాటు చేశారా, ఇతర వివరాలు, కూలీల సమస్యలు ఏమైనా ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు ఎక్కువ మంది కూలీలను తీసుకురావాలన్నారు. ఉపాధి పనులను చక్కగా చేయాలని, యావరేజ్ రేట్ పెరగాలన్నారు. కూలీలకు నీడ పెద్దగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉపాధి పనులు చేసేటప్పుడు ఏవైనా ప్రమాదాలు జరిగితే ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకాలు తోడుగా ఉంటాయన్నారు. ఉపాధి పనులు చేస్తే రోజుకు 300 రూపాయలు వస్తుందని, గ్రామంలో ప్రతి ఒక్కరూ ఉపాధి పనులకు రావాలని, మీ చుట్టుపక్కల వారికి కూడా ఉపాధి పనులకు రావాలని కూలీలు చెప్పాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తదనంతరం రైతు సాధిక్ వలీ తోటలో ఫారంపాండ్ నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఆ తరువాత గ్రామంలో రైతు బి.గోవిందు నిర్మించుకున్న పశువుల షెడ్డును జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. 2.30 లక్షల రూపాయల అంచనాతో పశువుల షెడ్డును ఏర్పాటు తరువాయి 6లో..

## ప్రధాని సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రుల బృందం











**అనంతపురం పెన్ పవర్ మే 1 :** భారతదేశం ప్రధాన మంత్రి అమరావతికి విచ్చేస్తున్న సందర్భంగా వెలగపూడి, సచివాలయం ప్రాంతానికి దగ్గరలో ఏర్పాటు చేసిన 'అమరావతి పునఃప్రారంభం సభ' ప్రాంగణాన్ని రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. సభావేదిక, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు, అతిథిలు, రాజధాని కోసం భూములిచ్చిన రైతులు కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్యాలరీలు, అలాగే సభాప్రాంగణంలో కూర్చునేవారందరికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చేసిన ఏర్పాట్లు, సభకు చేరుకునే మార్గాలు, పార్కింగ్ స్థలాలు, ఆహారం, తాగునీరు, భద్రతా ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. సంబంధిత అధికారులను ఆయా అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ఆర్థికమంత్రితో పాటు మంత్రులు పి.నారాయణ, నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర, పలు శాఖలకు చెందిన అధికారులు తదితరులు ఉన్నారు.

## ప్రధాని రాష్ట్ర పర్యటనను విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి**



**కడప, పెన్ పవర్ మే 1 :** మే నెల 2వ తేదీన భారత ప్రధాని నరేంద్రమోడీ రాష్ట్ర రాజధానిలో పర్యటించనున్నారని.. ఆయన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా అధికారులను ఆదేశించారు. బుధవారం రాత్రి కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి.. భారత ప్రధాని రాష్ట్ర పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ప్రత్యేక అధికారులతో జిల కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్ర పర్యటన కార్యక్రమాల్లో పాల్గొనే అధికారులంతా బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి నియోజకవర్గం నుండి 10 వాహనాల ద్వారా ప్రధాని సభా కార్యక్రమంలో పాల్గొనేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలను సమాయత్తం చేయాలన్నారు. అందుకే సంబంధించి కట్టుదిట్టమైన భద్రతా చర్యలను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు లేకుండా కార్యక్రమాన్ని సజావుగా సాగేలా.. మన జిల్లా వంతు అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, డిఆర్డీఏ, డ్వామా పీడీలు ఆనంద్ నాయక్, అదిశేషారెడ్డి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు, నియోజక వర్గ ప్రత్యేక అధికారులైన వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్లడ్ స్టోరేజ్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్ రాజకుమారి గణియా






**నంద్యాల, పెన్ పవర్ మే 1 :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పరిశీలించారు. బుధవారం నంద్యాల పట్టణం కేసి కెనాల్ కాంపౌండ్ లోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయంలో రక్త నిల్వ కేంద్ర ఏర్పాటు కోసం పునరుద్ధరించిన భవనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల జిల్లా కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రక్త నిల్వ కేంద్ర ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని ఈ మేరకు పునరుద్ధరించిన భవనాన్ని కలెక్టర్ పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్‌ను త్వరలో ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సంబంధిత ఇంజనీర్, రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బందిని ఆదేశించారు. రక్త నిల్వ కేంద్రానికి అవసరమయ్యే నూతన పరికరాలను, రక్తం నిల్వ చేసే యంత్రాలను కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కమిటి వైస్ చైర్మన్ మారుతి కుమార్, కోశాధికారి నాగేశ్వర రావ్, కమిటి సభ్యులు ఉస్మాన్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి సత్య కుమార్ కృషితో

## ఆర్డీటీకి అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు



**ధర్మవరం పెన్ పవర్ మే1 :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఆర్డీటీ సంస్థ ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యువల్ పునరుద్ధరించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేస్తున్న కృషికి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీ సంస్థకు అనుకూలంగా చర్యలు తీసుకుంటోంది. ఎఫ్.సీ.ఆర్.ఏ కోసం ఆర్డీటీ తాజాగా దరఖాస్తు చేసుకుంటే తగినవిధంగా అనుకూలంగా స్పందిస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పినట్లు సత్య కుమార్ తెలిపారు. ఆర్డీటీ సంస్థ ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యువల్ ను పునరుద్ధరించి ఆర్డీటీ సేవలను కొనసాగేలా చూడాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్‌కి గతంలో (12/08/24) లేఖలు రాశారు. అప్పటినుండి ఆర్డీటి సేవల పునరుద్ధరణ కోసం కేంద్ర ప్రభుత్వ పెద్దలతో, అధికారులతో సత్యకుమార్ అనునిత్యం సంప్రదింపులు జరుపుతున్నారు. ఆర్డీటీ సంస్థ డైరెక్టర్ మాంచో ఫెర్రర్ ను గతంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వద్దకు తీసుకెళ్లిన సంగతి కూడా మంత్రిగారు గుర్తుకు చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో దాదాపు 3891 గ్రామాల్లోని 4.50 లక్షల కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంతోపాటు , కరువు కారణంగా అల్లాడుతున్న ప్రజలకు ఆర్డిటి సంస్థ ఉచిత గృహాలు నిర్మించడం, స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం, నీటి వనరుల కోసం చెక్ డ్యాములు నిర్మించడం, అధునాతన సేవలతో వైద్యం అందించడం, పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను ఉచితంగా అందించడం, పర్యావరణ పరిరక్షణా కార్యక్రమాలు నిర్వహించడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతోందని చెప్పారు. ఆర్డీటీ సంస్థ ప్రభుత్వ సహకారంతో ప్రతి ఏటా 5 వేలకు పైగా ఇళ్ళను , స్వచ్ఛభారత్ లో భాగంగా 40,000 మరుగుదొడ్లను పేదల కోసం నిర్మిస్తోందని, అయితే ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యువల్ కాకపోవడంతో ఆర్డీటీ సంస్థ సేవలకు ఆటంకం కలుగుతున్నాయని, దీని కారణంగా పలు సేవా కార్యక్రమాలు రద్దయ్యే ప్రమాదంలో ఉన్నాయని ఆయన చెప్పారు. కుల మతాలు, రాజకీయాలకతీతంగా నిస్వార్థంతో సేవలందిస్తున్న ఆర్‌డిటి చేపడుతున్న కార్యక్రమాలకు అంతరాయం లేకుండా చూడాల్సిందిగా మంత్రిగారు కోరారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రులు ఇంటెలిజెన్స్ వర్గాలు పలు స్వచ్ఛంద సేవా సంస్థల విషయంలో అభ్యంతరాలు తెలియజేయడంతో ఆర్డీటీ సంస్థ రెన్యువల్ విషయంలో కూడా సమస్య ఏర్పడిందని, అయితే ఆర్డీటీ సంస్థ కొత్తగా ఎఫ్.సీ.ఆర్.ఏ కు దరఖాస్తు చేసుకుంటే తగినవిధంగా అనుకూలంగా స్పందిస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రిగారు తెలిపారు.

## కిషోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ పోస్టర్ విడుదల



**అనంతపురం పెన్ పవర్ మే 1 :** స్థానిక కలెక్టరేట్లోని తన చాంబర్లో కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ వినోద్ కుమార్ కిషోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ పోస్టర్‌ను ఐ.సి.పి.ఎస్ సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఐసిడిఎస్ పిడి పి.నాగమణి వారి ఆదేశాల ప్రకారం అనంతపురం జిల్లాలో ఈ ప్రత్యేక సమ్మర్ క్యాంపెయిన్ గ్రామ, వార్డు స్థాయిలో కిషోరి బాలికల సాధికారత కొరకు రూపొందించబడిందని, విద్య యొక్క ప్రాముఖ్యత, ఋతుస్రావ ఆరోగ్యం మరియు వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, ఉన్నత విద్య మరియు కెరీర్ మార్గదర్శనం, బాల్య వివాహాల వలన కలిగే దుష్ప్రభావాలు, సైబర్ భద్రత, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవల వినియోగం, స్వీయ రక్షణ, ఆర్థిక నిర్వహణ, నాయకత్వం మరియు నిర్ణయాధికారం, లింగ వివక్ష, పునరుత్పత్తి ఆరోగ్యం, శారీరక వ్యాయామం, యోగా వంటి పలు అంశాలపై వారికి వేసవి సెలవులలో అంగన్వాడి లేక సచివాలయ కేంద్ర పరిధిలో షెడ్యూల్ ప్రకారం శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామ/వార్డు స్థాయి వనరుల బృందం, అంటే మహిళా పోలీసు, అంగన్వాడి కార్యకర్త, ఏ.ఎన్.ఎం, వి.ఓ నాయకురాలు/సభ్యురాలు, సి.ఆర్పి లేదా విద్యా కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన క్యాలెండర్ ప్రకారం నిర్దేశిత బోధన ఆయా అంశాల మీద సంబంధిత రిసోర్స్ పర్సన్ ద్వారా అవగాహనా తరగతులు (గ్రూపు చర్చలు) నిర్వహిస్తారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ గారు, సంబంధిత శాఖల జిల్లా అధికారులను, తమ నియంత్రణలో పనిచేసే ఫీల్డ్ స్థాయి సిబ్బందికి అవసరమైన సూచనలు జారీ చేయాలని, కిషోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ను మే 2, 2025 నుండి జూన్ 10, 2025 వరకు విజయవంతంగా అమలు చేయడానికి కృషి చేయాలని ఆదేశించారు. అలాగే, ఎం.పి.డి.ఓలు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ మరియు వార్డు స్థాయి బాలల సంక్షేమ మరియు సంరక్షణ కమిటీ సమావేశాలు మే 2, 2025న అన్ని సెక్రటిరియట్లలో తప్పనిసరిగా నిర్వహించేలాగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి మహిళా పోలీసులు సదరు కమిటికి మెంబర్ కన్వీనర్‌గా ప్రధాన భూమిక పోషిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణా అధికారి మంజునాథ్, ప్రొటెక్షన్ అధికారి చంద్రకళ, కౌన్సిలర్ సంధ్య, సోషల్ వర్కర్లు వసంత లక్ష్మి వెంకట్ కుమార్, అవుట్ రీచ్ వర్కర్ కమలాక్షి పాల్గొన్నారు.

### సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో

# మరమ్మత్తులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్**



**తిరుపతి, మే 01 :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో అవసరమైన మరమ్మత్తులను నాణ్యతతో చేపట్టాలని, అలాగే వాటికి సంబంధించిన అంచనాల ప్రతిపాదనలను నిర్దేశించిన గడువులోపు పంపించాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖలతో పాటు మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలల అధికారులు, ఇంజినీరింగ్ శాఖాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. కనీస మౌలిక వసతుల కోసం అవసరమైన మరమ్మత్తులకు ప్రత్యేక నిధులు కేటాయించినందున, వాటిని ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తూ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. సంబంధిత శాఖలు మరమ్మత్తుల అవసరాలను గుర్తించి, అవసరమైన నిధుల అంచనాలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదనంగా అవసరమైన నిధులు సిఎస్ఆర్, ఎంపీ లాడ్స్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ద్వారా సమీకరించి మరమ్మత్తులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వసతి గృహాల్లో మరుగుదొడ్ల మరమ్మత్తులు, రన్నింగ్ వాటర్ అందుబాటులో ఉండేలా, ప్రతి కొళాయికి ట్యాప్ ఏర్పాటు, ట్యూబ్ లైట్లు, ఎలక్ట్రికల్ వైరింగ్, ఎల్ఈడి బల్బులు, వంటగదికి ఎగ్జాస్ట్ ఫ్యాన్, స్టోర్‌కు మెష్, కిటికీలకు దోమల మెష్, తలుపులు, లీకేజీ రహిత గదులు, ఫ్లోరింగ్, ఆర్ఓ త్రాగునీటి ప్లాంట్ లాంటి పనులు నాణ్యతతో, లోపంలేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. నాసిరకం మెటీరియల్‌ను వాడరాదని స్పష్టం చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్ల మరమ్మత్తుల నిమిత్తం ఏపీ ఈడబ్ల్యూఐడీసీ ఇంజినీరింగ్ అధికారులు నిధులను సకాలంలో వినియోగించి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. అధికారులు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పూర్తయిన వసతి గృహాలను స్థానిక శాసన సభ్యులు, ప్రజాప్రతినిధుల ద్వారా ప్రారంభించాలన్నారు. బాలికల వసతి గృహాలకు ప్రహరీ గోడల నిర్మాణాన్ని కూడా చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి విక్రం కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి రాజేంద్ర రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజాసోము, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి (ఇంచార్జి) వెంకటేశ్వరరావు, జిల్లా భూగర్భ గనుల శాఖ అధికారి, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి, మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల జిల్లా సమన్వయకర్త రేష్మ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల జిల్లా సమన్వయకర్త గీత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెల్లూరు, అసిస్టెంట్ సంక్షేమ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కిషోరి వికాసం సమ్మర్ పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు, పెన్ పవర్ ఏప్రిల్ 01:** కిషోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆవిష్కరించారు. గురువారం జిల్లా సచివాలయం నందు జిల్లా కలెక్టర్ కిషోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ పోస్టర్‌ను ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీమతి వెంకటేశ్వరితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రత్యేక సమ్మర్ క్యాంపెయిన్ గ్రామ మరియు వార్డు స్థాయిలో కిషోరి బాలికల సాధికారత కొరకు రూపొందించ బడిందని, విద్య యొక్క ప్రాముఖ్యత, ఋతుస్రావ ఆరోగ్యం మరియు వ్యక్తగత పరిశుభ్రత, పోషకాహారం, ఉన్నత విద్య మరియు కెరీర్ మార్గదర్శనం, బాల్య వివాహాల వలన కలిగే దుష్ప్రభావాలు, సైబర్ భద్రత, చైల్డ్ హెల్ప్ లైన్ సేవల వినియోగం, స్వీయ రక్షణ, ఆర్థిక నిర్వహణ, నాయకత్వం మరియు నిర్ణయాధికారం, లింగ వివక్ష , పునరుత్పత్తి ఆరోగ్యం, శారీరక వ్యాయామం, యోగా వంటి పలు అంశాలపై వారికి వేసవి సెలవులలో అంగన్వాడి/సచివాలయ కేంద్ర పరిధిలో షెడ్యూల్ ప్రకారం శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ/వార్డు స్థాయి వనరుల బృందం, మహిళా పోలిసు, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వీఓ నాయకురాలు/సభ్యురాలు, విద్యా కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన క్యాలెండర్ ప్రకారం నిర్దేశిత రోజున ఆయా అంశాల మీద సంబందిత రిసోర్స్ పర్సన్ ద్వారా అవగాహనా తరగతులు (గ్రూపు చర్చలు) నిర్వహిస్తారని, ఇందుకు సంబంధించి మహిళా పోలీసులు సదరు కమిటీకి మెంబర్ కన్వీనర్‌గా ప్రధాన భూమిక పోషిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణా అధికారి సుబ్రమణ్యం,లీగల్ ఆఫీసర్ వెంకటేశ, ప్రొటెక్షన్ అధికారులు శివ, రాధ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి సత్య కుమార్ యాదవ్‌తో

## యువతకు ఉద్యోగ మహోత్సవం




**ధర్మవరం పెన్ పవర్ మే1 :** రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సత్య సాయి జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా ధర్మవరంలోని స్థానిక సాయి రామ్ ITI కళాశాల ఆవరణంలో జాబ్ మేళా నిర్వహించబడింది. ఈ జాబ్ మేళాకి 11 కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళాకు సుమారు 110 మంది యువతీ యువకులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా అందులో 67 మంది వివిధ కంపనీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ యొక్క జాబ్ మేళ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గం ఇంచార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ 2024 సంవత్సరం ఏప్రిల్ 4న ఎన్నికల ప్రచారానికి ధర్మవరంలో అడుగుపెట్టిన సత్య కుమార్ యాదవ్ గారు, గ్రామాల వారీగా ఇంటి ఇంటికి తిరుగుతూ యువతతో నేరుగా ముఖా ముఖి మాట్లాడారు ఆ సందర్భంగా, అనేక మంది యువతీయువకులు ఉద్యోగాలు లేక బాధపడుతున్నారని, తమకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఆ మాటలు గుండెల్లో వేసుకున్న శత్యకుమార్ యాదవ్ గారు, ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టారు. ఆయన ప్రత్యేకంగా స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా అనేక ఉద్యోగ మేళాలను నిర్వహించారు సంస్కృతి సేవాసమితి ఆధ్వర్యంలో CNB గార్డెన్స్ వేదికగా జరిగిన ఉద్యోగ మేళాల్లో దాదాపు 1700 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించబడ్డాయి. ఇది మాత్రమే కాకుండా, మళ్ళీ రెండో దశలో రెండు వేల మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా పలు కంపెనీలు ముందుకొచ్చాయి. ఇందులో కొన్ని కంపెనీలు యువతకు లక్ష రూపాయల నుంచి రెండు లక్షల దాకా వార్షిక జీతాలు అందించే అవకాశం కూడా కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి ప్లేస్ మెంట్ అధికారి తేజ్ కుమార్, మరియు A.P స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సిబ్బంది మరియు సీడాప్ సిబ్బంది ఎంప్లాయిమెంట్ అధికారి, ITI కన్వీనర్/ప్రిన్సిపల్ రాయప రెడ్డి గారు, పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేస్, అప్రెంటిషిప్ అడ్వైజర్స్ ఓబులేసు, ITI కళాశాల కరస్పాండెంట్ హరినాథ్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి గారు, మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మోక్ష మార్గాన్ని ఉపదేశించిన గొప్ప తాత్వికవేత్త....

## భగవద్ రామానుజాచార్యులు : డా.కె.టి.వి.రాఘవన్



**తిరుమల పెన్ పవర్ మే 1 :** శ్రీ వైష్ణవాన్ని, అష్టాక్షరి మంత్రంలోని అర్థన్ని సామాన్యులకు మోక్ష మార్గాన్ని ఉపదేశించి, ఈ సహస్రాబ్దిలోనే గొప్ప తాత్వికవేత్తగా, సామాజిక సంస్కర్తగా భగవద్ రామానుజాచార్యులు నిలిచిపోయారని తిరుపతికి చెందిన డా..కె.టి.వి.రాఘవన్ ఉద్ఘాటించారు. టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వార్యంలో తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో గురువారం సాయంత్రం శ్రీ రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు రెండవ రోజుకు చేరుకున్నాయి. ఈ పసందర్భంగా డా..కె.టి.వి.రాఘవన్ “శ్రీ రామానుజాచార్యులు – శ్రీ వైష్ణవతత్వం” అనే అంశంపై ఉపన్యసిస్తూ, భగవద్ రామానుజార్యులు సాక్షాత్తు ఆదిశేషుని అంశ అని తెలిపారు. తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం, తిరుమల శ్రీవారి ఆలయంలో నిర్వహించే నిత్య కైంకర్యాలు, దివ్యదేశాలలో ఆయన స్థాపించిన వ్యవస్థ నేటికి కొనసాగుతుందన్నారు. శ్రీరామానుజాచార్యులను గొప్ప వేదాంతిగా అభివర్ణించారు. భక్తితో కూడిన జ్ఞానం, శరణాగతితో ఈ జన్మలోనే ‘మనుషులకు, పశు వులకు, పక్షులకు’ మోక్షం సాధ్యమని ‘శ్రీ వైష్ణవ సాంప్రదాయం’ గ్రంథంలో వుందని చెప్పారు. మనుషులందరూ వేదాధ్యయనానికి అర్హులేనని చాటిన మహనీయుడన్నారు. అనంతరం ఎస్వీ సంగీత నృత్య కళాశాల అధ్యాపకులు శ్రీ వేంకటేశ్వర్లు హరికథా గానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ప్రోగ్రాం అధికారి శ్రీ పురుషోత్తం, ఇతర అదికారులు, విశేష సంఖ్యలో పుర ప్రజలు పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తీశ్వరున్ని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కేకే చౌదరి



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి ,మే 1 :** శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మ వార్ల దర్శనార్థమై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కేకే చౌదరి విచ్చేశారు. వీరికి తెలుగుదేశంపార్టీ నాయకుడు బాలాజీ రెడ్డి స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం మేధా గురుదక్షిణామూర్తి సన్నిధానం వద్ద శేష వస్త్రంతో సత్కరించి వేదపండితులచే ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల చిత్రపటా న్ని, తీర్థప్రసాదా లను అందచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు బాలాజీ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.సుబ్బయ్య, ఖద్దర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్గానిక్ కెమిస్ట్రీలో ర్యాంకు సాధించిన విద్యార్థిని పవిత్ర



**పలమనేరు మే 1, (పెన్ పవర్) :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీచదివిన విద్యార్థి పవిత్ర శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ నందు ఎమ్.ఎస్.సి.ఆర్గానిక్ కెమిస్ట్రీ చదివి ఇటీవల యూ.జి.సి సి.ఎస్.ఐ. ఆర్ పరీక్షలో 117వ ర్యాంకుతో జూనియర్ రీసెర్చ్ ఫెల్లో సాధించిన విద్యార్థినిని గురువారం కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేసులు ప్రత్యేకంగా అభినందించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రసాయన శాస్త్రంలో పి.హెచ్.డి చేసి ఉన్నత శిఖరాలను అదురోహించాలని ఆకాంక్షించారు.జె.ఆర్.ఎఫ్‌తో పి.హెచ్.డి.లో చేరికతో విద్యార్థికి ప్రతినెలా యూ.జి.సి నుండీ 42వేల రూపాయలు స్థయిఫండ్ వస్తుందని ఆయన వివరించారు. ఇందులో రసాయన శాస్త్ర అధ్యాపకులు భానుప్రకాష్,చిన్నరెడ్డి,బాలాజీ వైస్ ప్రిన్సిపాల్ షణ్ముగం తదితరులు ఉన్నారు.

## శ్రీకాళహస్తిలో న్యాయ విజ్ఞాన సదస్సు



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, మే1 :** శ్రీకాళహస్తిలో గురువారం మండల లీగల్ సర్వీస్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు. ప్రముఖ న్యాయ వాదులు రాజేశ్వరరావు, మల్లికార్జున్, శ్రీరాములు లేబర్ ఆఫీసర్ రంగనాథ్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. న్యాయ శాస్త్రంలో కార్మికులకు కల్పించిన చట్టాల గురించి కార్మికు లకు తెలియజేశారు. ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

## మే డే సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు




**కర్నూలు పెన్ పవర్ మే 1 :** జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులైన జి. కబర్థి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే ఉత్సవాలను న్యాయ సేవ సదన్ నందు ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం NALSA (అసంఘటిత రంగం లో కార్మికులకు న్యాయ సేవలు) పథకం, 2015 మరియు రాజ్యాంగం కల్పించిన చట్టాలను గురించి అవగాహన కల్పించి, వీటివల్ల మీ సమస్యలను పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. కార్మిక చట్టాలను గురించి అవగాహన కల్పించారు. అనంతరం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సాంబశివరావు మాట్లాడుతూ కార్మికులందరూ ఈ–శ్రమ్ కార్డులు పొందవలసిందిగా కోరారు. ఈ కార్డు ఉంటే ప్రభుత్వం అందించే అన్ని రకాల సామాజిక భద్రత పథకాలు వివిధ సంక్షేమ పథకాలు కార్మికులకు వర్తింపజేయడం జరుగుతుందని తెలిపాడురు. ఈ కార్డు పొందిన ప్రతి కార్మికుడికి ఒక సంవత్సరం పాటు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద రెండు లక్షల ప్రమాద మరణ/అంగవైకల్య బీమా ఉచితంగా కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ శ్రీలక్ష్మి, కేశన్న, ప్రసాద్, దుకాణ కార్మికులు, ఆటో, హమాలీ, బిల్డింగ్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ



**తిరుపతి, పెన్ పవర్ మే 1 :** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా...ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు ఉదయాన్నే సచివాలయం సిబ్బంది ద్వారా వారి ఇంటి వద్దకు వెళ్ళి క్రమం తప్పకుండా పింఛన్లను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం ఉదయం రేణిగుంట మండలం, తూకివాకం పంచాయతీ నందు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేసి పలువురు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి తో కలిసి జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ జిల్లాలో సచివాలయ సిబ్బంది ఉదయాన్నే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని తెలిపారు.

జిల్లాలో ఏప్రిల్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల ను 2,61,230 మంది ఫించన్ దారులకు సుమారు 111.84 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఇంటింటికి వెళ్లి పెన్షన్ లను అందజేస్తూ పెన్షన్లు అందిస్తున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతినెల ఒకటవ తేదీన మీ ఇంటి వద్ద కు వచ్చి పెన్షన్ల పంపిణీ చేస్తున్నారా అని లబ్ధిదారులను అడిగారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఉదయాన్నే తమ ఇంటి వద్దకే వచ్చి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నారని ఫించన్లు తమకు ఎంతగానో ఆసరాగా ఉందని కలెక్టర్ కు తెలిపారు. తుకివాకం గ్రామ పంచాయితీ నందు విశ్వనాథరెడ్డి వృద్ధాప్య పెన్షన్ రూ.4000, విభిన్న ప్రతిభావంతులు అయిన గంగాధరం, మునెమ్మ, మునికుమార్ వారికి రూ.6000, వితంతు పెన్షన్ కింద రాధమ్మ, మహా లక్ష్మమ్మ రూ.4000 ను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి జిల్లా కలెక్టర్ ట్రైనీ కలెక్టర్, సంబంధిత అధికారులతో కలిసి అందచేశారు. దేశంలో ఎక్కడా లేనంతగా పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పేదలకు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి అందిస్తున్నారని కలెక్టర్ లబ్ధిదారులకు వివరించారు. ముఖ్యమంత్రి పెంచి ఇచ్చిన పెన్షన్లు తమ జీవనోపాధికి



ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి పలువురు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఎంపిడిఓ విష్ణు చిరంజీవి, తాసిల్దారు సురేష్ బాబు, గ్రామ సర్పంచ్ మునిశేఖర్ రెడ్డి, సచివాలయం సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల కోసం బిజెపి ప్రభుత్వంపై మేడే అమరుల స్ఫూర్తితో పోరాటం : రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్ పిలుపు





**కడప పెన్ పవర్ మే 1 :** మేడే ను పురస్కరించుకొని కడప నగరంలోని ఓం శాంతి నగర్ లో నెలకొన్న ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయం నందు జెండా ఎగరవేయడం జరిగింది. అనంతరం ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, అఖిల భారత అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర అధ్యక్షురాలు సుబ్బమ్మలు మాట్లాడుతూ కార్మిక హక్కులను నిర్లక్ష్యం బిజెపి ప్రభుత్వంపై మేడే అమరవీరుల స్ఫూర్తితో పోరాటం కొనసాగించాలని అన్నారు ఆనాడు అమెరికా దేశంలో చికాగో పట్టణం హే మార్కెట్లో వేలాదిమంది కార్మికులు రోజుకు 16,18 పని గంటలు వద్దని పెద్ద ఎత్తున సమ్మె చేస్తుంటే ఆనాడు ఉన్న పాశవిక ప్రభుత్వం కార్మికులపై కాల్పులు జరిపి వేలాది మంది కార్మికులను పొట్టన పెట్టుకుందని వారు వాపోయారు.అప్పటి నుండి ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో రోజుకు 18 గంటల పని వేళలు మార్చాలని నిరసనలు చేపట్టిన పోరాట ఫలితంగా 8 గంటల పని వేళలు వచ్చాయని గుర్తు చేశారు కానీ నేడు దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోర్టు చట్టాలను తెచ్చి రోజుకు 12 గంటల పని వేళలు తీసుకువచ్చే విధంగా చట్టాలు చేశారని కార్మిక సంఘాలు పెట్టుకునే హక్కును కాల రాస్తున్నాయని కనీస వేతనం అమలు చేయట్లేదన్నారు దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రైవేటు పరం చేస్తున్నాయని కార్పొరేట్ శక్తులకు రాయితీలుస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నారని అన్నారు కార్మికులను కులాల పేరుతో మతాల పేరుతో విభజిస్తున్నారన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం పై కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని మోడీ తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మిక,కర్షక ఐక్యతతోనే ఈ దేశంలో సమసమాజ నిర్మాణం జరుగుతుందని అందుకోసం ప్రజలంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర కార్యదర్శి అరుణకుమారి, విద్యార్థి బ్లాక్ జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్రప్రసాద్, బన్నీ, అఖిల్, మౌనిక, ప్రియాంక శశికళ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి తీర్థం తీసుకున్న ధర్మవరం వైసీపీ సీనియర్ నాయకులు



**ధర్మవరం, పెన్ పవర్, మే 01 :** ధర్మవరం పట్టణంలోని 10వ వార్డుకు చెందిన వైసీపీ సీనియర్ నాయకులు వడ్డే శిన్, బోయ నరసింహులు తమ మిత్రబృందంతో కలిసి గురువారం భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిని మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పార్టీ కండువాలు కప్పి ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు గారు మాట్లాడుతూ, కేంద్రం మరియు రాష్ట్రంలోని బీజేపీ నాయకత్వం ప్రజలకు అనేక అభివృద్ధి పథకాలను అందిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గం లో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి నేతృత్వంలో డయాలసిస్ సెంటర్ స్థాపన, గ్రామీణ ప్రాంతాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం ధర్మవరం పట్టణ అభివృద్ధికి రూ.3 కోట్ల ప్రత్యేక నిధుల సమీకరణ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ప్రత్యక్ష లాభాలను అందిస్తున్నారని వివరించారు. ఇక గత వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనం అవడం జరిగింది , కానీ ఇప్పుడు ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్థిక వ్యవస్థను స్థిరపరచే ప్రయత్నాలు



జరుగుతున్నాయని, అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోందని హరీష్ బాబు తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ గారి సహకారం అమూల్యమైందని కొనియాడారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వ్యవహారి శైలిపై హరీష్ బాబు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ధర్మవరం ను అభివృద్ధి చేయలేని నాయకులను ప్రజలు తిరస్కరించారు. అయినప్పటికీ తాను ఎమ్మెల్యే అని చెప్పుకోవడం ప్రజాస్వామ్యంపై అవమానంగా ఉంది. నీవు రాజకీయాలలో కొనసాగేందుకు అర్హత లేని వ్యక్తివి అంటూ మండిపడ్డారు. సోషల్ మీడియాలో తాను ఎమ్మెల్యే అనిపించుకోవడం దురుద్దేశపూరితమని, ప్రజల తీర్పును గౌరవించడం నేర్చుకోవాలని హరీష్ బాబు గారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అంబటి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేస్, రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, మైనార్టీ నాయకులు నబి రసూల్, కృష్ణాపురం జమీర్, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, కుంచూపు నారప్ప, భక్తవత్సల నాయుడు, బోయ లింగమయ్య బ్రదర్స్, మహిళా నాయకురాలు రాధమ్మ, నాగరత్నమ్మ, మహాలక్ష్మి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంప్‌లు ఉండే విధంగా చర్యలు చేపట్టండి : డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ

**కర్నూలు, పెన్ పవర్ మే 1 :** ప్రభుత్వ కార్యాలయాలు అన్నిటిలోనూ ర్యాంప్‌లు ఉండే విధంగా చర్యలు చేపడతామని డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి వైకల్య కమిటీ సమావేశాన్ని సంబంధిత అధికారులతో డిఆర్ఓ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో శారీరక వికలాంగులకు ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులు అప్రూవ్ చేసేవి చాలా పెండింగ్ లో ఉన్నాయని మెంబర్లు తన దృష్టికి తీసు కుని వచ్చారని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని డిఆర్ఓ తెలిపారు.. జిల్లా స్థాయి వైకల్య కమిటీ సమావేశాన్ని 6 నెలలకు ఒకసారి నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని డిఆర్ఓ తెలిపారు.. మెంబర్లు తన దృష్టికి తీసుకొని వచ్చిన ప్రతి సమస్యని పరిశీలించి వాటిని కలెక్టర్ గారి దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, విభిన్న ప్రతిభావంతుల శాఖ



సహాయ సంచాలకులు రాయిస్ ఫాతిమా, ఎల్డిఎం రామచంద్రరావు, జిల్లా స్థాయి వైకల్య కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## బోర్ల వద్ద పిచ్చి మొక్కల తొలగింపు




**సోమల/పెన్ పవర్/మే 1 :** ప్రభుత్వం ఆదేశాల మేరకు కందూరు గ్రామపురవీధులలో కందూరు పంచాయతీ కార్యదర్శి జయశంకర్ త్రాగునీటి బోర్ల వద్ద పారిశుద్ధ్య కార్మికులతో గురువారం పనికిరాని మొక్కలను తొలగించారు. డ్రైనేజీ కాలువలు క్లీన్ చేయడం, డ్రైనేజీ కాలువులకు సమీపాన ఉన్న పిచ్చి మొక్కలు తొలగించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేస్ట్ అనగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పంచాయతీ కార్మికుల ద్వారా సేకరించాలన్నారు. వాటిని ఎస్ డబ్ల్యు పి సి కేంద్రం నందు తిరిగి ఉపయోగంలోకి తెచ్చే విధానాలను చేయడం ద్వారా వాటి ద్వారా కలిగే హానిని అరికట్టవచ్చు అన్నారు. ప్రజలు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను అనగా పనికిరాని టీవీలు, కంప్యూటర్లు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మిషన్లు, మొబైల్ ఫోన్లు, కాలిక్యులేటర్లు మొదలగును ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ వారికి అందించి వాటి ద్వారా జరిగే కాలుష్యాన్ని నివారించడంలో సహకారం అందిస్తారని కోరుతున్నామన్నారు. అనంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జయశంకర్, సచివాల సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి 340 సిలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




**కర్నూలు, పెన్ పవర్ మే 01 :** జాతీయ రహదారి 340సిలో పెండింగ్ ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎన్హెచ్ 340 సి పిడిని ఆదేశించారు. గురువారం నంద్యాల చెక్ పోస్ట్ నుండి గార్గేయపురం వరకు జరుగుతున్న ఎన్హెచ్ 340 సి నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల చెక్ పోస్ట్ నుండి గార్గేయపురం వరకు జరుగుతున్న ఎన్హెచ్ 340సికి సంబంధించి ఎల్లమ్మ దేవాలయం, మిలిటరీ కాలనీ, గార్గేయపురం చెరువు వద్ద పనులు పెండింగ్ ఉన్నాయన్నారు. భూసేకరణ పూర్తి చేసి స్వాధీనం చేసి, నెల రోజులైనా ఎందుకు పెండింగ్ లో ఉన్నాయని కలెక్టర్ ఎన్హెచ్ అధికారులను ప్రశ్నించారు. కాంట్రాక్టర్లను పిలిపించి వారితో మాట్లాడి పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎన్హెచ్ 340 ఆపరేషనల్ మెయింటెనెన్స్ సెంటర్ లో నిర్వహిస్తున్న సీసీ కెమెరాల నిర్వహణను కలెక్టర్ పరిశీలించారు. జాతీయ రహదారుల్లో వాహనాల కదలికలు, ప్రమాదాలు జరిగినపుడు సీసీ కెమెరాల పనితీరు తదితర విషయాలను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఎన్హెచ్ 340 సి పిడి పద్మజ, ఎన్హెచ్ ఆర్ అండ్ బి ఈఈ శంకర్ రెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు మండల తహసీల్దార్ రమేష్ బాబు, నేషనల్ హై వే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీతా బాయి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యాలయంపై బిజెపి నాయకుల దాడిఅప్రజాస్వామిక, పిరికిపంద చర్య : తులసి రెడ్డి



కడప పెన్ పవర్ మే 1 : విజయవాడ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంపై,పీసీసీ అధ్యక్షురాలుపై,కాంగ్రెస్ నాయకులపై కొందరు బిజెపి నాయకులు, కార్యకర్తలు కోడి గుడ్ల తో,టమాటాల తో దాడి చేయడం అప్రజాస్వామిక , పిరికిపంద చర్య అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. గురువారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ విభజన చట్టంలో సెక్షన్ 94,సబ్ సెక్షన్ 3 ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ రాజధానిలో సచివాలయం, అసెంబ్లీ,రాజ్ భవన్,హైకోర్టు,రోడ్లు,డ్రెయినేజీ,విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు.కానీ 11 సంవత్సరాలు అయినా కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు.ఈ అంశాన్ని ప్రస్థావిస్తే కాంగ్రెస్ నాయకులపై కోడిగుడ్లతో దాడి చేస్తారా? 2015 అక్టోబర్ 22 న విజయదశమి పార్లమెంటు మట్టి, యమునా నది నీటిని తెచ్చి నరేంద్ర మోడీ ఉద్దండ రాయుని పాలెం వద్ద రాజధాని అమరావతికి శంఖుస్థాపన చేశారు. పనులు జరగ లేదు.10 ఏళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా వుండిపోయాయి.చెయ్యాలి చెల్లి పెళ్లి మళ్ళీ మళ్ళీ అన్నట్లు మే 2 వ తేదీన మళ్ళీ శంఖు స్థాపన చేయబోతున్నారు.ఈ విషయాన్ని ప్రస్థావించినందులకు కాంగ్రెస్ నాయకులపై టమోటాలతో దాడి చేస్తారా? రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాధి నేతలనే తరిమి కొట్టిన కాంగ్రెస్ పార్టీ కొందరు బిజెపి నాయకుల తాటాకు చప్పుళ్లకు, ఉడత ఊపులకు బెదిరి పోదని తులసి రెడ్డి అన్నారు.

**సింహాచలం దుర్ఘటన :** పరమ పవిత్ర పుణ్య క్షేత్రం సింహాచలంలో చందనోత్సవం సందర్భంగా బుధవారం గోడ కూలి 7 మంది భక్తులు చనిపోవడం విషాదకరం,బాధాకరం అని తులసి రెడ్డి అన్నారు.మానవ వైఫల్యం వున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. విచారణ కమిటీ నివేదిక అందిన వెంటనే కారకులపై తగు చర్యలు తీసుకోవాలి.గత కొంత కాలంగా దేవాలయాల వద్ద వరుస సంఘటనలు జరుగుతున్నాయి.తిరుమల కల్తీ నెయ్యి,తిరుపతి తొక్కిసలాటలో 6 మంది చనిపోవడం,టిటిడి గోశాలలో గోవులు చనిపోవడం, కాశీనాయన క్షేత్రంలో కట్టడాలు కూల్చడం,ఇప్పుడు సింహాచలం లో గోడ కూలి ఏడుగురు చనిపోవడం ఇలా అనేక దుస్సంఘటనలు జరిగాయి ఇవి పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తులసి రెడ్డి సూచించారు.

## కార్మికుల హక్కుల పరిరక్షణ కొరకు పోరాడుదాం: సిఐటియు

### మేడే వేడుకల్లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్



**సత్యవేడు/పెన్ పవర్/ మే 1 :** తిరుపతి జిల్లా సత్యవేడు మండలం పేరడం గ్రామ ఆక్సిలరీ శాఖ,మధనంబేడు గ్రామ భవన నిర్మాణ కార్మికుల సంఘం, పట్టణంలోని సిఐటియు కార్యాలయం వద్ద సిఐటియు కార్యకర్తలు, ఆర్టీసీ బస్టాండ్ వద్ద సరస్వతి ఆటో యూనియన్, పోస్ట్ ఆఫీస్ వద్ద శ్రీ శ్రీ సదవాలమ్మ భవన నిర్మాణ కార్మిక సంఘం,ఎంపీడీవో కార్యాలయం ఎదుట అంగన్వాడి హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్, గ్రీన్ అంబాసిడర్ కార్మిక సంఘం, ఏపీఎస్ఆర్టీసీ డిపో ఎస్ డబ్ల్యు ఎఫ్ సంఘం గురువారం నాడు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్ ఆధ్వర్యంలో సిఐటియు జెండాను ఎగురవేసి మిఠాయిలు పంచి పెట్టి కార్మిక దినోత్సవం మేడేను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మేలుగు రమేష్కా మాట్లాడుతూ కార్మిక వర్గం నేడు అనుభవిస్తున్న చట్టాలన్నీ బ్రిటీష్ కాలం నుంచి కార్మికులు పోరాడి సాధించుకున్నవేయని పేర్కొన్నారు. ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ,అతి తక్కువ జీతాలతో పనిచేయడం,పని భద్రత లేకపోవడం, ఎనిమిది గంటల పనిని 12 గంటలు చేయడం లాంటి అనేక సమస్యలతో కార్మిక వర్గం నేటికీ సతమతమౌతొందని తెలిపారు. ఇప్పుడున్న కార్మిక హక్కులకు రక్షణ కూడా లేకుండా కార్మిక వర్గాన్ని అణచడానికి, తమ దోపిడీని తీవ్రం చేయడానికి కేంద్ర ప్రభుత్వం నల్ల లేబర్ కోడ్స్ ను తెచ్చిందన్నారు. కోవిడ్ కాలంలో ప్రజలంతా ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని

జీవనం గడుపుతున్న కాలంలో అకస్మాత్తుగా ఈ కోడ్లు ప్రత్యక్షమయ్యాయని తెలిపారు. పార్లమెంట్లో నామమాత్రంగా నైనా చర్చ జరపలేదని రాజ్యాంగ విరుద్ధమన్నారు.బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులకు కార్మిక లోక సంక్షేమాన్ని మరిచి కాంగ్రెస్,టిడిపి,వైఎస్ఆర్ సీపీలు పూర్తి మద్దతు ఇవ్వడం దుర్మార్గమన్నారు. పార్లమెంట్లో వామపక్షాలు,డీఎంకే పార్టీలు మాత్రమే వ్యతిరేకించడానికి గుర్తు చేశారు. బ్రిటిష్ కాలం నుంచి కార్మిక పోరాటాల ఫలితంగా సాధించిన కార్మిక చట్టాలలో లోపాలను తొలగించి కార్మిక వర్గానికి ఉపయోగపడే లేబర్ కోడ్ను తెస్తామని జాతీయ మీడియాలో బిజెపి బడాయి కబుర్లు చెప్పడం ఎంతవరకు సబబో తమను తాము ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. పాలకవర్గంలోని బిజెపి బడా కార్పొరేట్లు అంబానీ ఆదానీలకు దాసోహమై వారికి అనుకూలంగా 29 కార్మిక చట్టాలను మార్చి 2019లో వేతనాల కోడ్ను 2020లో పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్,వృత్తి భద్రత,ఆరోగ్యం,పని పరిస్థితుల కోడ్ అనే మూడు కోడ్లను తెచ్చిందన్నారు. యావత్ కార్మిక చట్టాల్లోని సారాన్ని పిండి సారం లేని లేబర్ కోడ్స్ పిప్పిని మనముందుంచిందని చెప్పుకొచ్చారు. ఈ లేబర్ కోడ్లు అమల్లోకి వస్తే 29 కార్మిక చట్టాలు రద్దవుతాయని తెలిపారు. కార్మిక వర్గం పార్లమెంట్ బయట,జైల్ భరోసా లాంటి భారీ పోరాటాలు సమ్మెల ఫలితంగా ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం కొత్త లేబర్ కోడ్లను అమలు చేయలేక వెనక్కు తగ్గవలసి వచ్చిందని తెలిపారు. ఇది ముమ్మాటికి కార్మిక వర్గ విజయమని పేర్కొన్నారు.కానీ నేడు మరల బిజెపి కేంద్ర ప్రభుత్వం తమ ప్రయత్నాలను ముమ్మరం చేయడంలో భాగంగా లేబర్ కోడ్స్ అమలు చేయడానికి రాష్ట్రాలలో అధికారులకు ట్రైనింగ్కు పూనుకుందన్నారు. దీన్ని అడ్డుకోవడానికి కార్మికుల హక్కుల పరిరక్షణ కొరకు 2025 మే 20 దేశవ్యాప్తంగా జరిగే కార్మిక నిరవధిక సమ్మెలో కార్మిక వర్గం, స్థానికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పేరడం ఆర్జిలరీ శాఖ సభ్యులు అమూల్ రోస్లిన్ వృద్ధులకు సిఐటియు నాయకులు మెలుగు రమేష్ చేతులు మీదుగా చీరలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ కార్మిక సంఘ నాయకులు,కార్యకర్తలైన కృష్ణయ్య,మునస్వామి,యేసయ్య తిరుమల రెడ్డి, సెల్వం, మగి, పన్నీరు, పయని, నిర్మల, భువన, జయకుమార్, బాబు, బాలసుబ్రమణ్యం, శివకుమార్లు పాల్గొన్నారు.

## మే 4న ప్రశాంత వాతావరణంలో నీట్-2025 పరీక్ష

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్




**అనంతపురం, పెన్ పవర్ మే 01 :** మే 4న జరగనున్న నీట్-2025 ప్రవేశ పరీక్షల నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేసి విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నీట్-2025 ప్రవేశ పరీక్షల నిర్వహణ పై రెవెన్యూ, పోలీస్, విద్య, వైద్య, అగ్నిమాపక శాఖ, ఆర్టీసి, ఇతర సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, అడిషనల్ ఎస్పీ డివి రమణమూర్తి ,అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓఏ మలోల తదితరులతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎంబిబిఎస్, బిడిఎస్, బిఏఎంఎస్, బిహెచ్ఎంఎస్ వంటి మెడికల్ గ్రాడ్యుయేషన్ కోర్సులలో ప్రవేశాల కొరకు NTA (National Testing Agency) నిర్వహిస్తున్న NEET (National Eligibility cum Entrance Test) పరీక్షలు జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ బాలురు నందు (360 మంది) గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ నందు (294 మంది) శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నందు(720 మంది) జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ అనంతపురం కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ నందు (480 మంది) కెఎస్ఎన్ గవర్నమెంట్ కాలేజీ ఉమెన్ నందు(480 మంది విద్యార్థిని, విద్యార్థులు 4న ఆదివారం మద్యాహ్నం 2.00 గం.ల నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఈ పరీక్షల నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద, ప్రశ్నా పత్రాలు భద్రపరచే ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేయాలని పోలీస్ ఎస్కార్ట్ల సహాయంతో ప్రశ్నా పత్రాలను కస్టోడియన్ లు వివిధ బ్యాంకులలో వచ్చిన పరీక్ష పేపర్లను సూపరింటెండెంట్లు, పోలీసు సహకారంతో తీసుకురావాలని సూచించారు. వాటిని పరీక్షా కేంద్రాలకు తరలించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్ష లు జరిగేకేంద్రాల వద్దగల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించి కట్టుదిట్ట భద్రత ఏర్పాటు చేయాలని, పరీక్ష పూర్తి అయిన ఒక గంట తర్వాత వరకు అమలు చేసే విధంగా చూడాలని పోలీసు శాఖ వారిని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో పరీక్షలు రాసే ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులకు వారిని క్షుణ్ణంగా పరిశీలించాలని, పరీక్షా కేంద్రాల వద్ద వాహనాల పార్కింగ్ కు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ జామ్ నియంత్రణ చర్యలు చేపట్టాలని,పోలీసు సిబ్బంది పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులు ఆదేశించారు.

పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాలలో విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని, జనరేటర్ లను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను, త్రాగునీటి వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షలకు హాజరగు విద్యార్థులు సరియైన సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యం మరియు అవసరం ఉన్నచోట్ల బస్సులను ఆపే విధంగా వారికి ఆదేశాలు అందజేయాలని, ఆర్టీసి అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రాల లో సిసి కె మెరాలు ఏర్పాటు చేయాలని, జామర్స్ ను ఒకరోజు ముందుగానే పూర్తి చేసి పరీక్షించాలని,విభిన్న ప్రతిభావంతులకు వీల్ చైర్ లను ప్రతి పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేయాలని, అత్యవసర వైద్య సేవ నిమిత్తం ఓఆర్ఎస్ పాకెట్లు, అత్యవసర మందులు, అంబులెన్స్, ఫైర్ ఇంజిన్ ఏర్పాటు ఉండాలన్నారు.

పరీక్షా హాలులోకి ఇన్విజిలేటర్లు, విద్యార్థులు మొబైలు ఫోన్ లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకు రాకూడదన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం లో రెవెన్యూ తరపున, పోలీస్ తరపున ఒక నోడల్ అధికారిని నియమించా లన్నారు. పరీక్షా కేంద్రాలలో సీటింగ్ అరేంజ్మెంట్ లు పకడ్బందీగా చేయాలని, లైట్ లు, ఫ్యాన్ లు సౌకర్యం ఉండేలా చూడాలన్నారు. దివ్యాంగ విద్యార్థులకు పరీక్ష కేంద్రంలో వీల్ చైర్లను, సహాయకులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నీట్ యూజీ నియమ నిబంధనలను తప్పక పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశానికి కలెక్టర్ కార్యాలయం ఏవో అలెగ్జాండర్ పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపాల్, వైద్య శాఖ అధికారి, విద్యుత్ శాఖ అధికారి, చీఫ్ సూపరింటెండెంట్స్, విద్యా శాఖాదికారులు, కార్మిక శాఖ అధికారులు, నీట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన జిల్లా పంచాయతీ అధికారికి వీడ్కోలు : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా








**నంద్యాల, పెన్ పవర్ ఏప్రిల్ 30 :** జిల్లా పంచాయతీ అధికారి షేక్ జమీఉల్లా పంచాయతీరాజ్ వ్యవస్థలో సుదీర్ఘకాలం క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీలోని నేషనల్ పీజీ కళాశాలలోని సమావేశపు హాలులో ఏర్పాటుచేసిన జిల్లా పంచాయతీ అధికారి షేక్ జమీఉల్లా పదవీ విరమణ వీడ్కోలు సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థల్లో కొలువుతీరిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యమని... పంచాయతీరాజ్ వ్యవస్థలో సుదీర్ఘకాలం క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి జిల్లా పంచాయతీ అధికారి షేక్ జమీబుల్లా పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. నంద్యాల జిల్లాలో జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి విస్తృత సేవలు అందించారన్నారు. ప్రధానంగా శ్రీశైలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు, ఉగాది ఉత్సవాలు, గత నాలుగు నెలల నుండి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో పాల్గొని పారిశుధ్య చర్యలు ముమ్మరం చేసి ముందుండి నడిపించారని కలెక్టర్ తెలిపారు. జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి, డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, డిఎల్డిఓ శివారెడ్డి తదితరులు జిల్లా పంచాయతీ అధికారి జమీ ఉల్లా చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పదవీ విరమణ పొందిన జిల్లా పంచాయతీ అధికారికి జిల్లా కలెక్టర్, తదితర అధికారులు పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు.

## జాబ్ కార్డులున్న ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులు

**(3వ పేజీ తరువాయి)** చేయడం జరగగా, రైతుకు బహువార్షిక పశుగ్రాస క్షేత్రం (పెరీనియం ఫాడర్)ను ఇచ్చేలా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామ చివరన ఏర్పాటు చేసిన పశువుల తొట్టెను తనిఖీ చేశారు. ఆ తరువాత గ్రామంలో ప్రజలతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్రప్రదేశ్ సాధించడంలో భాగంగా జిల్లాలోని గ్రామాలను స్వర్ణ గ్రామాలుగా మార్చాలన్నారు. ఇందుకోసం గ్రామాల్లో గోశాలలు ఏర్పాటు, ఇంకుడు గుంతలు, ఫారంపాండ్లు, పశువుల షెడ్లు, నీటి తొట్టెలు, బహువార్షిక పశుగ్రాస క్షేత్రం ఏర్పాటు, తదితరాలు ఏర్పాటు చేయడం జరుగుతోందని, వీటన్నింటి ద్వారా గ్రామాలను స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దవచ్చన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తెలియజేసిన విధంగా పేదల సేవలో ప్రభుత్వం కింద తరలివచ్చి ఇంటింటికి వెళ్లి పెన్షన్లను ఇవ్వడం, గ్రామ అభివృద్ధి పనులు చేస్తున్నామని, ఇందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి నెల ఒక నియోజకవర్గంలోని ఒక గ్రామంలో ఇంటింటికి వెళ్లి పెన్షన్లను అందిస్తున్నామని, ఈరోజు రాప్తాడు నియోజకవర్గంలోని బండమీదపల్లిలో పెన్షన్లను ఇంటి వద్దకే వెళ్లి అందించామన్నారు. గ్రామంలో పరిశుభ్రత ఇంకా మెరుగయ్యేలా చూడాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ప్లాస్టిక్ వాడకం మానివేయాలని, మురికినీరు వెళ్లేందుకు కాలువలు ఉండాలని, గ్రామం గురించి, మీ చుట్టుపక్కలవారి గురించి ప్రజలంతా ఆలోచించాలన్నారు. వేసవికాలంలో 100 శాతం జాబ్ కార్డులున్న ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులకు రావాలని, పనులకు వెళ్తే ఆదాయం వస్తుందని, కూలీలంతా పనులకు వచ్చేలా చేయాల్సిన బాధ్యత ఎంపీడీవో, ఏపీవో, ఫీల్డ్ అసిస్టెంట్లు, అధికారులపై ఉందన్నారు. ఉపాధి పనులు చేయడం ద్వారా భూగర్భజలాలు పెరుగుతాయని, ఎక్కువ పంటలు పండించే అవకాశం ఉంటుందన్నారు. హార్టికల్చర్లో మామిడి తోటల పెంపకాన్ని మరింత ఎక్కువ ప్రోత్సహిస్తామని, ఉపాధి హామీ కింద ఉద్యాన పంటల మొక్కలు అందిస్తామన్నారు. ప్రతి ఒక్కరి ఇంటి వద్ద ఇంకుడు గుంత ఉండాలని, పొలాల్లో ఫారంపాండ్ ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి ఇంటి వద్ద పశువులు ఉండాలని, వాటి నుంచి ఆదాయం వస్తుందన్నారు. రాష్ట్రంలో ఎక్కువగా చిత్తూరు జిల్లాలో గోశాలలను ఏర్పాటు చేయగా, రెండవ స్థానంలో అనంతపురం జిల్లాలో 1,400 పైగా గోశాలలను ఏర్పాటు చేశామని, వాటిని ఇంకా ఎక్కువగా చేపడుతామన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బండమీద పల్లి నుంచి లాలాసాహెబ్ పల్లి వరకు తారు రోడ్డు నిర్మించాలని, ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని, పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందుకు గ్రామానికి రోడ్డు మంజూరు చేస్తామని, సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. చివరగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రం (ఎస్డబ్ల్యుపిసి షెడ్డు)ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డ్వామా పిడి సలీమ్ భాష, డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా పరిషత్ సీఈవో రామచంద్రారెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కల్యాణి, డిఎల్డిఓ లాలితాబాయి, తహసీల్దార్ విజయ కుమారి, ఎంపిడిఓ విజయలక్ష్మి, డిఎల్పిఓ విజయ కుమార్, సర్పంచ్ పద్మావతి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పౌల్ట్రీ రంగం ద్వారా ఉపాధి కల్పన : జిల్లా కలెక్టర్



**చిత్తూరు పెన్ పవర్ మే 01 :** జిల్లాలో రైతులు వ్యవసాయ రంగంతో పాటు పాడి పరిశ్రమ, పౌల్ట్రీ రంగాలలో ఉన్న ఉపాధి అవకాశాలను వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఆరిఫ్ తో కలిసి పౌల్ట్రీ రంగంలో ఉపాధి అవకాశాల నిమిత్తం ఆసక్తి ఉన్న రైతులతో జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంతో పాటు పాడి పరిశ్రమ, పౌల్ట్రీ రంగాల ద్వారా ఉన్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసు కునేందుకు కృషి చేయాలన్నారు. పౌల్ట్రీ రంగంలో ఆసక్తి ఉన్న రైతులకు నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ సహకారంతో ముందుగా పౌల్ట్రీ రంగంలో విజయవంతమైన రైతులతో తగు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రంగంలో ఆసక్తి ఉన్న రైతులకు పౌల్ట్రీ ఏర్పాటుకు అవసరమైన ఆర్థిక సాయం నిమిత్తం బ్యాంకర్లతో సమావేశం నిర్వహించి ఆర్థిక సాయం అందించేందుకు చర్యలు చేపడతామని ఇందుకు అవసరమైన డిపిఆర్లను రైతులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ ఈసీ మెంబర్ రమేష్ మాట్లాడుతూ పౌల్ట్రీ రంగంలో ఆసక్తి ఉన్న రైతులు మాత్రమే ఈ రంగంలో రాణించగలరని వారికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలను మా సంస్థ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్ఈసి జోనల్ చైర్మన్ శ్రీనివాసులు నాయుడు, యాదమరి బంగారు పాల్యం మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## తుంబ గ్రామంలో పింఛన్లు పంపిణీ చేసిన చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్



**బంగారుపాళ్యం/పెన్ పవర్/మే1 :** బంగారుపాళ్యం మండలం తంబ గ్రామం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం తుంబ గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీ నందు సచివాలయ ప్రభుత్వ సిబ్బందితో కలిసి అవ్వ తాతలకు, వితంతువులకు దివ్యాంగులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల డబ్బులు పంపిణీ చేస్తూ పెన్షన్ డబ్బులు ప్రతి నెల పెన్షన్ లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులని అడిగి తెలుసుకొని లబ్ధిదారులతో మాట్లాడుతూ ఒక నెలలో ఏదైనా పనిమీద బయట వెళ్లిన అనారోగ్యంతో హాస్పిటల్ లో ఉన్న రెండు నెలలు తీసుకోకపోయినా మూడు నెలలు కలిపి 4000 ఇస్తున్న పెన్షన్ ని 12 వేల రూపాయలు, 6000 ఇస్తున్న పెన్షన్ 18000గా మూడోనెలతో కలిపి తీసుకుని సదుపాయం కూడా ప్రభుత్వం కల్పించిందని అవ్వ తాతలు, వితంతువులు, దివ్యాంగులైన వారందరికీ ఆనందంగా జీవించడానికి ఒక భరోసా, కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి మీ అందరి శుభ ఆశీస్సులు దీవెనలు ఎల్లవేళలా ఉండాలని కోరిన చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ కార్యదర్శి బొజ్జయ్య, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు దామోదరం, పంచాయతీ కార్యదర్శి గౌరీ, మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.